# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## ములుగు

## జయశంకర్ భూపాలపల్లి

గురువారం 19 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 19, 2023

MULUGU JAYASHANKAR BHUPALPALLY

పేజీలు PAGES : 12




మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



ఏండ్లుగా భూమిని నమ్ముకుని బతుకుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. అడవిని ఆధారంగా చేసుకొని పోడు సాగు చేసుకుంటున్న వారికి హక్కులు కల్పించి పట్టాలు పంపిణీ చేసింది. గిరిజనుల దశాబ్దాలనాటి కలను నెరవేర్చి అటవీ శాఖ వేధింపులకు ఫుల్ స్టాప్ పెట్టింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 3,210 మంది రైతులు లబ్ధి పొందారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 33 గ్రామ పంచాయతీల పరిధిలో 51 హాబిటేషన్లలో 817 మంది రైతులకు 2,756 ఎకరాలకు పోడు పట్టాలు అందాయి. మంథని, భూపాలపల్లి నియోజకవర్గాల మధ్య పోడు భూములు సగానికి పైగా మంథని నియోజకవర్గంలో ఉండడంతో రెవెన్యూ పరంగా పట్టాలకు నోచుకోలేదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గండ్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారు. అటవీ శాఖ వేదింపులు తప్పడంతో గిరిజనులు స్వేచ్ఛగా సాగు చేసుకుంటూ రైతుబంధును సైతం అందుకుంటున్నారు.

-జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 18(నమస్తే తెలంగాణ)

# గిరిజనోత్సాహం

## జయశంకర్ జిల్లాలో 7,892.91 ఎకరాలకు పోడు పట్టాలు

- 3,210 మంది రైతులకు లబ్ధి
- భూపాలపల్లి నియోజకవర్గంలో 817 మందికి 2,756 ఎకరాలు
- ఏళ్లనాటి కల సాకారం చేసిన సీఎం కేసీఆర్.. సరిహద్దు వివాదాలకు చెక్
- లబ్ధిదారులకు రైతు బంధు.. ఆనందంలో గిరిజనులు

2



లెంకలగడ్డలో పోడు భూమిలో సాగవుతున్న పత్తి పంట

# బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

- సర్కార్ సంక్షేమంతో అన్ని వర్గాలకు సమన్యాయం
- అభివృద్ధిని, మ్యానిఫెస్టో, సంక్షేమ పథకాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలి.. పార్టీపై ప్రజలకు విశ్వాసం ఉంది
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లి మండలంలో పర్యటన
- పలు గ్రామాల్లో ప్రచారం, బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశం

8

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మొగుళ్ల పల్లి మండలకేంద్రంతో పాటు పటు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించి, కార్యక ర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు అనగానే ఆగం కావద్దని, ప్రతి బూత్ కన్వీనర్ తానే అభ్యర్థి అనుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. నిరు పేదలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఆలోచించి పనిచేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

- చిట్యాల(మొగుళ్ళపల్లి), అక్టోబర్ 18



ఏటూరునాగారంలో మహిళలను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నాగజ్యోతి

# ఆదరించి ఆశీర్వదించండి

- పేదింటి బిడ్డను ఒక్క అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పేదలకు వరం.. సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం
- నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు
- బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి
- ఏటూరునాగారం, శివ్వాపూర్, గోగులపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

8

# పార్టీలు ప్రవర్తనా నియమావళిని పాటించాలి

- ఎమ్మెల్యే అభ్యర్థులకు రూ. 40 లక్షల వ్యయ పరిమితి
- ప్రచార అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

6

# చాటింపు గొప్పగ.. సభ చప్పగ..

- ములుగు సభలో పసలేకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ప్రసంగం
- హిందీలో ఒకటి.. తెలుగులో మరోటి చెప్పడంతో అర్థం కాక సభికుల అయోమయం
- రాహుల్ గాంధీ మాట్లాతుండగానే వెళ్లిపోయిన జనం
- మాజీ ప్రధాని పీవీ పేరును ప్రస్తావించని ప్రియాంక.. పోడు పట్టాలివ్వలేదని అవాక్కులు
- ఆమె మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన భూపాలపల్లి అభ్యర్థి



రాహుల్ ప్రసంగిస్తుండగా ఖాళీ అయిన కుర్చీలు

2